# ఆదిలాబాద్ వార్త



మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్

శనివారం 15, ఆగస్టు 2026


## పోలీస్ ఉద్యోగార్థులకు ఉచిత శిక్షణకు ఎంపిక పరీక్ష



**ఆసిఫాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త :**

జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఉచిత పోలీస్ నియామకాల శిక్షణకు అభ్యర్థుల ఎంపిక పరీక్షను ఆగస్టు 15న మధ్యాహ్నం 1 గంటకు జిల్లాలోని నాలుగు ప్రాంతాల్లో నిర్వహించనున్నట్లు ఎస్పీ నితికా పంత్ శుక్రవారం తెలిపారు. జైనూర్, లింగాపూర్ మండలాల అభ్యర్థులకు జైనూర్ లోని జెడ్పిహెచ్ఎస్ బాలుర హైస్కూల్, కెరమెరి, సిర్పూర్ (యూ) మండలాల అభ్యర్థులకు జైనూర్లోని ఆశ్రమ హైస్కూల్, ఆసిఫాబాద్, తిర్యాని, వాంకిడి, రెబ్బెన మండలాల అభ్యర్థులకు ఆసిఫాబాద్ లోని సోషల్ వెల్ఫేర్ బాయ్స్ హైస్కూల్ (పురుష అభ్యర్థులకు), ఆసిఫాబాద్ లోని స్పోర్ట్స్ పాఠశాల (మహిళ అభ్యర్థులకు), కాగజ్‌నగర్ టౌన్, కాగజ్‌నగర్ రూరల్ సర్కిళ్ల పరిధిలోని కాగజ్ నగర్ టౌన్, ఈస్గాం, పెంచికల్‌పేట్, దహెగాం మండలాల అభ్యర్థులకు కాగజ్‌నగర్ లోని వసుంధర డిగ్రీ కళాశాల, చింతలమానేపల్లి, బెజ్జూర్, కౌటాల, సిర్పూర్ టీ మండలాల అభ్యర్థులకు కౌటాలలోని జెడ్పీహెచ్ఎస్ హైస్కూల్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. అభ్యర్థులు నిర్ణీత సమయానికి తమకు కేటాయించిన కేంద్రాలకు చేరుకోవాలని ఎస్పీ సూచించారు. ఎంపికైన వారికి ఉచిత వసతి, స్టడీ మెటీరియల్‌తో పాటు పోలీస్ నియామకాలకు ఉచిత శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పోలీస్ ఉద్యోగాలు సాధించాలని ఎస్పీ ఆకాంక్షించారు. ఈ ఎంపిక పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు ఉచిత వసతి సౌకర్యం, స్టడీ మెటీరియల్స్, ఉచిత శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. పోలీస్ నియామకాల ఉచిత శిక్షణకు ఎంపికయ్యే ఈ సువర్ణ అవకాశాన్ని అభ్యర్థులు సద్వినియోగం చేసుకొని, కష్టపడి శిక్షణ పొంది పోలీస్ ఉద్యోగాల్లో ఎంపికై తమ ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని ఎస్పీ నితికా పంత్ ఆకాంక్షించారు.




## బాసర అమ్మవారి క్షేత్రంలో రవాణా శాఖ ఉప కమిషనర్ రవీందర్‌కుమార్‌గౌడ్ ప్రత్యేక పూజలు

**భైంసా, ఆగస్టు 14, ప్రభాతవార్త:**

బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి బాలాలయంలో ఉమ్మడి నిజామాబాద్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల రవాణా శాఖ ఉప కమిషనర్ రవీందర్ కుమార్ గౌడ్ కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన వారికి జిల్లా మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు రమ్యరాణి, తిరుపతి, రజనీకాంత్ ఘనంగా స్వాగతం పలికారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ అర్చకులు ఉప కమిషనర్ దంపతులకు అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనాలు అందించారు. సర్పంచ్ తీగల వెంకటేష్ గౌడ్, కిష్ట గౌడ్ అమ్మవారి చిత్రపటాన్ని వారికి బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో అంజనీ దేవి, ఏఈవో గంగా శ్రీనివాస్, సూపరింటెండెంట్లు, సిబ్బంది, ఆలయ అర్చకులు, వేద పండితులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించాలి

★ నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

★ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి పటిష్ట ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశం

**నిర్మల్, ఆగస్టు 14, ప్రభాతవార్త:**

జిల్లాలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఘనంగా నిర్వహించాలని, స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం ఆయన ఎన్టీఆర్ మినీ స్టేడియంలో వేడుకల ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పోలీసు పరేడ్ మైదానం, వేదిక, గ్యాలరీలు, సాంస్కృతిక కార్యక్రమాల ప్రదేశాలు, తాగునీరు, విద్యుత్, పార్కింగ్, భద్రతా ఏర్పాట్లను ఆయన తనిఖీ చేశారు. వేడుకల్లో పాల్గొనే విద్యార్థులకు, విచ్చేసే అతిథులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

**స్మార్ట్ కార్డుల పంపిణీకి ప్రత్యేక ఏర్పాట్లు:** అనంతరం కడ్తాల్ సమీపంలోని సాగర్ కన్వెన్షన్ హాల్‌లో శనివారం నిర్వహించనున్న స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమ ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. లబ్ధిదారులకు ఇబ్బంది కలగకుండా క్యూ లైన్లు, తాగునీరు, సహాయ కేంద్రాలను ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. ఈ తనిఖీల్లో అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, డిఆర్వో రాథోడ్ రమేష్, డిఈఓ భోజన్న, డిఎస్పీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## పశువులను చోరీ చేసిన కేసులో ఆరుగురు నిందితుల అరెస్ట్

✻ వివరాలు వెల్లడించిన తాండూర్ సీఐ దేవయ్య

**తాండూర్, ఆగస్టు 14, ప్రభాతవార్త :**



తాండూర్ మండలంలోని గోపాల్ పేటలో పశువుల చోరీకి పాల్పడిన ఆరుగురు నిందితులను శుక్రవారం అరెస్టు చేసినట్లు తాండూర్ సీఐ దేవయ్య తెలిపారు. చోరీ కేసు వివరాలను సీఐ వెల్లడించారు. మండలంలోని గోపాలరావుపేట గ్రామానికి చెందిన తుపాకుల తిరుపతికి చెందిన నాలుగు పశువులను ఇటీవల గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారు. తిరుపతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. పశువుల దొంగతనానికి పాల్పడిన నిందితులపై నిఘా పెట్టి విచారణ చేశారు. ఈ విచారణలో గోపాలరావు పేటకు చెందిన బుర్రా భీమేశ్, రెబ్బెన మండలం పులికుంట గ్రామానికి చెందిన ఆత్రం శ్రీకాంత్, టేకం పోశం, గోగర్ల తిరుపతి, కమ్మరి కిష్టయ్య , సుంకే అంజన్నలను అదుపులోకి విచారించారు. పశువులను చోరీ చేశామని నిందితులు మిగతా 2లో..

### ప్రభుత్వ బియ్యం అక్రమ తరలింపుపై

# రైస్‌మిల్లర్‌పై పీడీ యాక్ట్

- రూ.15.70 కోట్ల విలువైన ప్రభుత్వ బియ్యం దారి మళ్లించినట్లు ఆరోపణలు
- పీడీ యాక్ట్ నిర్బంధ ఉత్తర్వులు జారీ రామగుండం సిపి అంబర్ కిశోర్ ఝా

**లక్షెట్టిపేట, ఆగస్టు 14, ప్రభాత వార్త**

ప్రభుత్వానికి అందించాల్సిన కస్టమ్ మిల్లింగ్ బియ్యాన్ని అక్రమంగా దారి మళ్లించి, బ్లాక్‌మార్కెట్‌లో విక్రయించి ఆర్థిక లాభాలు పొందినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న రైస్‌మిల్లర్ గంప సంతోష్‌కుమార్‌పై బ్లాక్‌మార్కెటింగ్ నిరోధక, నిత్యావసర వస్తువుల సరఫరా పరిరక్షణ చట్టం–1980లోని సెక్షన్ 3(1),3(2) కింద పీడీ యాక్ట్ నిర్బంధ ఉత్తర్వులు జారీ చేసినట్లు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా మిగతా 2లో..



## ప్రభుత్వ బియ్యం అక్రమ తరలింపుపై
# రైస్‌మిల్లర్‌పై పీడీ యాక్ట్

(మొదటిపేజీ తరువాయి)

తెలిపారు. ఈ ఉత్తర్వులను లక్సెట్టిపేట సీఐ రమణమూర్తి, దండేపల్లి ఎస్ఐ రాజవర్ధన్ లక్సెట్టిపేట సబ్‌జైలులో ఉన్న నిందితుడికి జైలు అధికారుల సమక్షంలో అందజేసి, అనంతరం చర్లపల్లి జైలుకు తరలించారు. గంప సంతోష్‌కుమార్ దండేపల్లి మండలం లింగాపూర్‌లోని ఎం/ఎస్ రామలక్ష్మణ్ ఇండస్ట్రీస్ రైస్‌మిల్ మేనేజింగ్ పార్ట్‌నర్‌గా ఉన్నారు. ప్రభుత్వంతో కుదుర్చుకున్న కస్టమ్ మిల్లింగ్ ఒప్పందాల ప్రకారం రబీ 2022-23, రబీ 2024-25 సీజన్లలో మొత్తం 9,244.206 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మిల్లింగ్ కోసం పొందారు. ఈ ధాన్యానికి సంబంధించి ప్రభుత్వానికి 6,286.059 మెట్రిక్ టన్నుల కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) అందించాల్సి ఉండగా, ఇప్పటివరకు 1,833.511 మెట్రిక్ టన్నులు మాత్రమే అందించినట్లు అధికారులు గుర్తించారు. ఇంకా 4,452.548 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ అందించాల్సి ఉండని, దానికి సమానమైన సుమారు 6,170.643 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని దారి మళ్లించినట్లు కేసు దర్యాప్తులో తేలిందని తెలిపారు. ఈ అక్రమాల వల్ల ప్రభుత్వానికి రూ.15.14 కోట్లకు పైగా నష్టం వాటిల్లినట్లు పౌరసరఫరాల శాఖ అధికారులు పేర్కొన్నారు. గత సీజన్లకు సంబంధించిన సీఎంఆర్ బకాయిలను కలుపుకుని మొత్తం నష్టం రూ.15,70,36,726గా నిర్ధారించినట్లు తెలిపారు. గంప సంతోష్‌కుమార్‌పై ప్రభుత్వ ధాన్యం దారి మళ్లింపునకు సంబంధించి 2025, 2026 సంవత్సరాల్లో మరో రెండు కేసులు కూడా నమోదయ్యాయి. అవి దండేపల్లి, హాజీపూర్ పోలీస్‌స్టేషన్లలో నమోదైనట్లు తెలిపారు. ప్రభుత్వ ధాన్యాన్ని అక్రమంగా దారి మళ్లించడం వల్ల ప్రజా పంపిణీ వ్యవస్థపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని కమిషనర్ తెలిపారు. సీఎంఆర్ సరఫరాలో కొరత ఏర్పడితే పేదలు, అర్హులైన లబ్ధిదారులకు సబ్సిడీ బియ్యం అందించే వ్యవస్థపై ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. గతంలోనూ నిందితుడిపై కేసులు నమోదైనప్పటికీ అక్రమ కార్యకలాపాలు కొనసాగించారని, సాధారణ క్రిమినల్ చట్టాల కింద తీసుకున్న చర్యలు నిరోధక ప్రభావం చూపలేదని తెలిపారు. ప్రస్తుతం దండేపల్లి పోలీస్‌స్టేషన్‌లో నమోదైన కేసులో నిందితుడు రిమాండ్‌లో ఉన్నాడని, బెయిల్‌పై విడుదలైతే మళ్లీ ఇదే తరహా అక్రమాలకు పాల్పడే అవకాశం ఉందని దర్యాప్తు అధికారులు నివేదించిన నేపథ్యంలో పీడీ యాక్ట్ కింద నిర్బంధ ఉత్తర్వులు జారీ చేసినట్లు సీపీ వెల్లడించారు. ప్రభుత్వానికి చెందిన నిత్యావసర వస్తువులను అక్రమంగా దారి మళ్లించి బ్లాక్‌మార్కెట్‌లో విక్రయించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని రామగుండం పోలీస్ కమిషనర్ హెచ్చరించారు.

## పశువులను చోరీ చేసిన కేసులో ఆరుగురు నిందితుల అరెస్ట్

(మొదటిపేజీ తరువాయి)

ఒప్పుకున్నారు. నిందితుల నుంచి బొలెరో వాహనం, రెండు బైకులు, పశువులను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు. పశువుల చోరీ కేసును చాకచక్యంగా చేదించిన తాండూర్ ఎస్సై ప్రసాద్ రావును, పోలీస్ సిబ్బందిని సీఐ అభినందించారు.

## మంచిర్యాలలో హెచ్ఐవీపై విస్తృత అవగాహన ప్రచారం

- రెండు నెలల పాటు ఐఈసీ కార్యక్రమాలు..
- స్వీయ ప్రమాద అంచనాకు ప్రత్యేక సంకేతం

**మంచిర్యాల, ఆగస్టు 14, ప్రభాతవార్త:**

హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై ప్రజల్లో అవగాహన పెంచేందుకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో రెండు నెలల విస్తృత సమాచార, విద్యా, ప్రచార కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ ప్రారంభించారు. ఆగస్టు 12 నుంచి అక్టోబర్ 12 వరకు జిల్లా వ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలతో పాటు ఇంటింటి ప్రచారం నిర్వహించనున్నారు. హెచ్ఐవీ వ్యాప్తి నివారణలో స్వీయ ప్రమాద అంచనా, ముందస్తు పరీక్షల ప్రాధాన్యతను డీఎంహెచ్‌వో వివరించారు. జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ రూపొందించిన స్వీయ ప్రమాద అంచనా సంకేతాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. హెచ్ఐవీపై సందేహాలు, గోప్యమైన కౌన్సెలింగ్ కోసం జాతీయ టోల్‌ఫ్రీ సహాయవాణి 1097ను వినియోగించుకోవాలని సూచించారు. సమీప సమగ్ర సలహా, పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు చేయించుకోవాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి వెంకటేశ్వర్లు, దిశా సీపీఎం నీలిమ, సీఎస్‌వో రాజేష్, డీఎండీవో సంతోష్, టీఐ స్నేహ, పీఎం పవన్, డీపీవో ప్రశాంతి, ఎల్‌డబ్ల్యూఎస్ పర్యవేక్షకుడు శ్రీకాంత్, డీపీసీ టీబీ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.



# హమాలీలకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి

- సిఐటియు మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు గోమాస ప్రకాష్

**తాండూర్, ఆగస్టు 14, ప్రభాతవార్త :**




తాండూర్ తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న నాయకులు, హమాలీలు

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన హామీ ప్రకారం హమాలీలకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని సిఐటియు మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు గోమాసప్రకాష్, సహాయ కార్యదర్శి దాగం రాజారం డిమాండ్ చేశారు. శుక్రవారం తాండూర్ తహసిల్దార్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో నాయకులు, హమాలీలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్కెట్ యార్డులు, సివిల్ సప్లై, జీసిసి, రైస్ మిల్లులు, గిడ్డంగులు, వ్యాపార సంస్థలు, తదితర పరిశ్రమలలో పనిచేస్తున్న హమాలి కార్మికులు తీవ్రమైన ఆర్థిక, సామాజిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. సమాజంలో సకల ప్రజలకు సరుకులు అందించడంలో హమాలీలు కీలక పాత్ర పోషిస్తున్నరని అన్నారు. ప్రభుత్వం హమాలీల రక్షణ కోసం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని, నిత్యావసర వస్తువుల ధరలు పెరిగినప్పటికీ హమాలీలకు కూలి రేట్లు పెరగలేదన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలు అందించాలని వారి డిమాండ్ చేశారు. హెల్త్ కార్డులు జారీ చేయాలని, ఉచిత వైద్య సేవలు అందించాలన్నారు. ఇంటి స్థలాలు, ఇందిరమ్మ ఇల్లు, ఆరోగ్య భీమా, ప్రమాద, సాధారణ మరణ భీమ పథకాలు, 55 ఏళ్ల పైబడిన కార్మికులకు పెన్షన్ వర్తింప చేయాలని, తదితర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసిల్దార్ జ్యోత్స్నకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో హమాలి సంఘం నాయకులు రవీందర్, లక్ష్మణ్, తదితరులు

# వరి వెదజల్లు సాగుపై క్షేత్ర ప్రదర్శన

**బెల్లంపల్లి, ఆగస్టు 14, ప్రభాతవార్త**



ఆత్మ ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ బెల్లంపల్లి వారి సహకారంతో చంద్రవెల్లి గ్రామంలో వరి వెదజల్లు సాగు విధానంపై రైతులకు క్షేత్రస్థాయి అవగాహన కార్యక్రమం, క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి సుద్దాల ప్రేమ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ చిరుముల శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతులకు వరి విత్తనాలను మండే కట్టకుని నేరుగా పొలంలో వెదజల్లే విధానాన్ని ప్రయోగాత్మకంగా చేసి చూపిస్తూ శిక్షణ ఇచ్చారు. నేరుగా వరి విత్తనాలను వెదజల్లడం ద్వారా పంట కాలాన్ని సుమారు 20 నుంచి 35 రోజులు తగ్గించుకోవచ్చని, ఎకరానికి 20 నుంచి 30 కిలోల విత్తనం సరిపోతుందని వ్యవసాయ అధికారులు తెలిపారు. ప్రస్తుత ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో వరి నారు సిద్ధం చేసుకోని రైతులు 125 రోజుల స్వల్పకాలిక వరి వంగడాలను ఎంచుకుని వెదజల్లు పద్ధతిలో సాగు చేయాలని సూచించారు. ఈ విధానంలో కలుపు యాజమాన్యాన్ని సమర్థవంతంగా చేపడితే సాంప్రదాయ పద్ధతులతో సమానంగా మంచి దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. అంతేకాకుండా కూలీల అవసరం, సాగు ఖర్చులు కూడా గణనీయంగా తగ్గించుకోవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి వ్యవసాయ విస్తరణ అధికారి చొప్పదండి తిరుపతి, రైతులు మహమ్మద్ రియాజ్, జంగపల్లి లక్ష్మీనారాయణతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# ఉద్యోగ ఖాళీలను 20 వేలకు పెంచి సప్లిమెంటరీ నోటిఫికేషన్ ఇవ్వాలి

**బెల్లంపల్లి, ఆగస్టు 14, ప్రభాతవార్త**



ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఏళ్లుగా ఎదురుచూస్తున్న విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఐక్య విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. ప్రస్తుతం ఉన్న ఉద్యోగ ఖాళీలను సమీక్షించి కనీసం 20 వేల పోస్టులకు పెంచి సప్లిమెంటరీ నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరారు. టీవీయూవీ, జీవీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున బెల్లంపల్లిలోని బీసీ వసతి గృహం ఆవరణలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ శాఖల్లో అనేక ఉద్యోగ ఖాళీలు ఉన్నప్పటికీ వాటిని పూర్తిస్థాయిలో భర్తీ చేయకపోవడంతో వేలాది మంది నిరుద్యోగులు తీవ్ర నిరాశకు గురవుతున్నారని అన్నారు. ఉద్యోగ నోటిఫికేషన్లలో జాప్యం కారణంగా వయోపరిమితి, ఆర్థిక ఇబ్బందులు, పోటీ పరీక్షలకు సుదీర్ఘకాలం సిద్ధమవుతున్న విద్యార్థులపై తీవ్ర ప్రభావం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఖాళీగా ఉన్న అన్ని పోస్టులను గుర్తించి వాటి వివరాలను పారదర్శకంగా ప్రకటించాలని, భవిష్యత్తులో ఏర్పడే ఖాళీలను కూడా దశలవారీగా భర్తీ చేసేందుకు స్పష్టమైన ఉద్యోగ క్యాలెండర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఉద్యోగ హామీలను ప్రభుత్వం నెరవేర్చాలని, నిరుద్యోగుల సమస్యలను రాజకీయ ప్రయోజనాలకు అతీతంగా సామాజిక బాధ్యతతో పరిష్కరించాలని కోరారు. విద్యార్థులు, నిరుద్యోగుల భవిష్యత్తుతో ప్రభుత్వం ఆటలాడటం మానుకోవాలని హెచ్చరించారు. తక్షణమే సంబంధిత శాఖల నుంచి ఖాళీల వివరాలను సేకరించి 20 వేల ఉద్యోగాలతో సప్లిమెంటరీ నోటిఫికేషన్ విడుదల చేయాలని, లేనిపక్షంలో విద్యార్థులు, నిరుద్యోగులను సమీకరించి ప్రజాస్వామ్య పద్ధతిలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక రాష్ట్ర కార్యదర్శి చిప్పకుర్తి శ్రీనివాస్, జాతీయ విద్యార్థి సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేరాల వంశీ, విద్యార్థి నాయకులు అభిరామ్, సంతోష్, హరీష్, మధు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బొజ్జు పటేల్‌కు వినతిపత్రం అందజేసిన సర్‌మేడీలు

**జైనూర్, ఆగస్టు 14, ప్రభాతవార్త:**



ఉట్నూర్ ఏజెన్సీ పరిధిలోని జైనూర్, సిర్పూర్(యు), లింగాపూర్ మండలాల్లో నెలకొన్న దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆయా మండలాల రాయి సెంటర్ల సర్‌మేడీలు, ఆదివాసీ నాయకులు శుక్రవారం ఖానాపూర్ ఎమ్మెల్యే వేడ్మ బొజ్జు పటేల్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఉట్నూర్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుమత విశ్వనాథరావు, పీఏసీఎస్ చైర్మన్ కొడప హన్ను పటేల్‌తో కలిసి నాయకులు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. అనంతరం ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా జైనూర్‌లో ఏకగ్రీవంగా తీర్మానించిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. జైనూర్‌లో నమోదైన కేసుల ఉపసంహరణ, ఐటీడీఏ ద్వారా ప్రత్యేక ఏజెన్సీ డీఎస్సీ ఏర్పాటు, జీఓ 109 ప్రకారం పోలీస్ ఉద్యోగాల భర్తీలో local ఆదివాసీలకు 75 శాతం రిజర్వేషన్, పోడు భూములకు హక్కు పత్రాల మంజూరు, 1/70 మరియు పేసా చట్టాల పకడ్బందీ అమలు వంటి డిమాండ్లను ఎమ్మెల్యే ముందుంచారు. ఈ విజ్ఞప్తులపై ఎమ్మెల్యే బొజ్జు పటేల్ సానుకూలంగా స్పందిస్తూ, సమస్యలను త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు గేడం గోపీచంద్, సర్‌మేడీలు గేడం గణపత్‌రావు, మెస్రం బాదిరావు, ఆత్రం ఆనంద్‌రావు, ఆత్రం మక్తూర్‌షా, నాయకులు మెస్రం షేకు, సర్పంచులు మాడావి మనోహర్, పెందూర్ గణపత్‌రావు, మెస్రం స్పందన భూపతి తదితరులు పాల్గొన్నారు.

# "కరప్షన్ క్యాబినెట్"గా కాంగ్రెస్ ప్రభుత్వం

**- ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి**



**నిర్మల్, ఆగస్టు 14, ప్రభాతవార్త:**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా అవినీతిలో కూరుకుపోయిందని బీజేఎల్పీ నేత, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు. శుక్రవారం నిర్మల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిలపై వస్తున్న అవినీతి ఆరోపణలపై క్యాబినెట్ సమావేశంలో ఇతర మంత్రులు నిలదీయాలని డిమాండ్ చేశారు. రూ.200 కోట్ల విలువైన భూమిని కేవలం రూ.7 కోట్లకే కేటాయించారనే వార్తలపై సీఎం స్పష్టత ఇవ్వాలన్నారు. కాంట్రాక్టర్ల బిల్లుల క్లియరెన్స్‌కు కమిషన్లు అడుగుతున్నారనే ఆరోపణలపై డిప్యూటీ సీఎం స్పందించాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలను ఉద్దేశపూర్వకంగా వాయిదా వేస్తున్నారని, ధరణి అక్రమాలపై ఫోరెన్సిక్ ఆడిట్ రిపోర్టును బయటపెట్టాలని కోరారు. ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకే హేట్ స్పీచ్ బిల్లును తీసుకువస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే అసెంబ్లీ సమావేశాలు నిర్వహించి అవినీతి ఆరోపణలపై చర్చించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీజేపీ నాయకులు రావుల రాంనాథ్, చిన్నయ్య, కౌన్సిలర్లు గంజి రాజు, నరేష్, అర్జున్, ఈశ్వర్, సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.



## కోతుల బెడదపై ప్రత్యేక బోన్లతో నియంత్రణ

**- కార్యక్రమాన్ని పరిశీలించిన మున్సిపల్ వైస్ చైర్మన్ మొహమ్మద్ షోయబ్ హుస్సేన్**

**నిర్మల్, ఆగస్టు 14, ప్రభాతవార్త:**

ఖానాపూర్ పట్టణంలో రోజురోజుకు పెరుగుతున్న కోతుల బెడదను అరికట్టేందుకు పురపాలక సంఘం ప్రత్యేక చర్యలు చేపట్టింది. బీఎస్ఎన్ఎల్ ఎక్స్ఛేంజ్ ఆఫీస్ పరిసర ప్రాంతంలో కోతులను పట్టేందుకు ప్రత్యేక బోన్లను ఏర్పాటు చేసి కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని శుక్రవారం ఖానాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ మొహమ్మద్ షోయబ్ హుస్సేన్ స్వయంగా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఇప్పటివరకు పట్టిన కోతుల సంఖ్య, వాటిని ఏయే ప్రాంతాల్లో వదులుతున్నారనే వివరాలను మున్సిపల్ శానిటేషన్ అధికారిని అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా కోతులను సురక్షితంగా పట్టి, వాటిని సమీప అటవీ ప్రాంతాల్లోకి తరలించాలని అధికారులకు సూచించారు. నివాస ప్రాంతాల్లోకి కోతులు వచ్చి ఆస్తి నష్టం, ప్రజలకు భయాందోళన కలిగిస్తున్నాయని, వెంటనే శాశ్వత పరిష్కారం చూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నిమ్మల రమేష్, ఆత్మ చైర్మన్ తోట సత్యం, నాయకులు అంకం మహేందర్, గొర్రె గంగాధర్, మేస సతీష్, జమాల్ ఖురేషి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని ఇతర ప్రాంతాల్లోనూ కోతుల బెడద ఉన్న చోట్ల దశలవారీగా బోన్లు ఏర్పాటు చేసి నియంత్రిస్తామని వైస్ చైర్మన్ తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలకు సౌండ్ సిస్టం అందజేత

**సారంగాపూర్, ఆగస్టు 14, ప్రభాతవార్త:**

మండలంలోని స్వర్ణ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు రూ.25 వేల విలువైన సౌండ్ సిస్టమ్‌ను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ హాది అందజేశారు. సొంత గ్రామంలోని విద్యార్థులకు మేలు చేయాలనే ఉద్దేశంతో సౌండ్ సిస్టమ్‌ను బహుకరించినట్లు పాఠశాల హెచ్ఎం నవీనజ్యోతి తెలిపారు. విద్యార్థుల తరఫున ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర బృందం, విద్యార్థులు, వార్డు సభ్యులు శ్రీనివాస్, అంజాద్, సాయి పాల్గొన్నారు.




## గల్ఫ్ కార్మికుల సంక్షేమంపై అధ్యయనానికి ఫిలిప్పీన్స్ పర్యటన

**సారంగాపూర్, ఆగస్టు 14, ప్రభాతవార్త:**

గల్ఫ్ కార్మికుల సంక్షేమం, రక్షణ విధానాలపై అధ్యయనం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వ ఎన్నారై అడ్వయిజరీ కమిటీ బృందం ఈ నెల 17 నుంచి 21 వరకు ఫిలిప్పీన్స్‌లో పర్యటించనుంది. ఈ విషయాన్ని కమిటీ చైర్మన్ డాక్టర్ బి.ఎం. వినోద్ కుమార్, వైస్ చైర్మన్ మంద భీంరెడ్డి తెలిపారు. ఈ ప్రతినిధి బృందంలో ఎమ్మెల్యేలు ఆది శ్రీనివాస్, డాక్టర్ ఆర్. భూపతి రెడ్డితో పాటు పలువురు కమిటీ సభ్యులు పాల్గొంటారు. గల్ఫ్ అండ్ ఓవర్సీస్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు ఆలోచనలో భాగంగా ఈ పర్యటన చేపడుతున్నారు. ఈ సందర్భంగా మనీలాలోని ఇండియన్ ఎంబసీ, ఫిలిప్పీన్స్ ప్రభుత్వ ప్రతినిధులు, అంతర్జాతీయ వలస కార్మిక సంఘాలతో సమావేశాలు కానున్నారు.



## కోటి యాభై లక్షల రూపాయల నిధులతో అభివృద్ధి పనులకు శ్రీకారం

**భైంసా, ఆగస్టు 14, ప్రభాతవార్త:**

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతానని, దశలవారీగా సమస్యలన్నీ పరిష్కరిస్తానని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ తెలిపారు. శుక్రవారం ముధోల్ మండలంలోని ఎడ్ బిడ్ తండా, ఎడ్ బిడ్, లోకేశ్వరం మండలంలోని కిష్టాపూర్ గ్రామాల్లో రూ.1.50 కోట్ల నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించడంతో పాటు శంకుస్థాపనలు చేశారు. ఎడ్ బిడ్ తండాలో రూ.32 లక్షలతో నిర్మించనున్న జగదాంబ మాత, సేవాలాల్ ఆలయానికి, రూ.40 లక్షలతో చేపట్టనున్న జీపీ భవనం, మహిళా సమైక్య భవన నిర్మాణాలకు భూమిపూజ చేశారు. ఎడ్ బిడ్ గ్రామంలో రూ.30 లక్షలతో నిర్మించనున్న గోదాము నిర్మాణానికి భూమిపూజ చేసి, రూ.10 లక్షలతో నిర్మించిన మహిళా సమైక్య భవనాన్ని ప్రారంభించారు. అలాగే కిష్టాపూర్ గ్రామంలో రూ.20 లక్షలతో నిర్మించిన జీపీ భవనం, రూ.20 లక్షలతో నిర్మించిన మహిళా సమైక్య భవనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముధోల్ మండలంలో రోడ్ల నిర్మాణానికి పెద్ద మొత్తంలో నిధులు వెచ్చించామని, కనకాపూర్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను త్వరలోనే పూర్తి చేయిస్తామన్నారు. అర్హులందరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయిస్తామని, లబ్ధిదారులు ఆందోళన చెందవద్దని కోరారు. రాబోయే రెండేళ్లలో అనుకున్న లక్ష్యం మేరకు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేష్ బాబు, ఆయా మండలాల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



## ఫీల్డ్ అసిస్టెంట్ల వేతనాలు చెల్లించాలి

**భైంసా, ఆగస్టు 14, ప్రభాతవార్త:**

భైంసా డివిజన్ పరిధిలోని గ్రామ పంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్ల యూనియన్ సమావేశం శుక్రవారం ఐఎన్‌టీయూసీ నాయకత్వంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ఫీల్డ్ అసిస్టెంట్లకు వేతనాల పెంపు, బకాయి వేతనాల చెల్లింపు, హెల్త్ కార్డులు, ఇన్సూరెన్స్ సదుపాయాలు, ఎఫ్‌టీఈ అమలు తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. తమ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు గోపాల్, ప్రధాన కార్యదర్శి రాములు, జిల్లా అధ్యక్షుడు సాయంధర్ విట్టల్, బాసర మండల అధ్యక్షుడు జనార్దన్, ముధోల్ మండల అధ్యక్షుడు రాజేశ్వర్, తానూర్ మండల అధ్యక్షుడు ధన్‌సింగ్, భైంసా మండల అధ్యక్షుడు సంజీవరెడ్డి, కుంటాల మండల అధ్యక్షుడు రాజేశ్వర్, కుబీర్ మండల అధ్యక్షుడు దిలీప్‌తో పాటు పలు గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



## బాసర లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సాగునీటి విడుదల

**భైంసా, ఆగస్టు 14, ప్రభాతవార్త:**

బాసర గోదావరి ఎత్తిపోతల పథకం ద్వారా రైతుల పంట పొలాలకు నీటి విడుదలను పునరుద్ధరించారు. లిఫ్ట్ ఇరిగేషన్ నూతన అధ్యక్షుడు పోగుల రాజేశ్వర్, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శుక్రవారం రెండు పంపుల ద్వారా కెనాల్‌లోకి సాగునీటిని విడుదల చేశారు. నీటి విడుదల పట్ల స్థానిక రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పోగుల రాజేశ్వర్ మాట్లాడుతూ.. పంటల సాగుతో పాటు రైతుల సంక్షేమానికి సాగునీరు ఎంతో కీలకమన్నారు. గత ప్రభుత్వ హయాంలో లిఫ్ట్ ఇరిగేషన్ నిర్వహణ లోపాలు, మరమ్మతుల కారణంగా రైతులకు సకాలంలో నీరు అందక ఇబ్బందులు పడ్డారని పేర్కొన్నారు. నాణ్యమైన నీటి సరఫరా అందించి రైతులను ఆదుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## జైనూర్‌లో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు

**జైనూర్, ఆగస్టు 14, ప్రభాతవార్త:**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండల పరిధిలోని గూడమామడ గ్రామ పంచాయతీలో శుక్రవారం ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన రహదారులకు ఇరువైపులా ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలు, గడ్డిని ట్రాక్టర్ల సహాయంతో తొలగించినట్లు సర్పంచ్ కుమ్ర యశోద కేశవరావు తెలిపారు. రోడ్లపై పేరుకుపోయిన చెత్త, పిచ్చి మొక్కల వల్ల వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడకుండా ఈ ముందస్తు చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని దోమల వ్యాప్తి, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామంలో నిరంతరం పారిశుద్ధ్య చర్యలు చేపడుతున్నామని సర్పంచ్ తెలిపారు. గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో అన్ని చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



# సింగరేణిలో గ్యాస్‌ఫికేషన్ కార్మికులకు లాభమా.. నష్టమా?

### కార్మికుల ఉద్యోగ భద్రతపై స్పష్టత ఇవ్వాలి - సింగరేణి గని కార్మిక సంఘం

**బెల్లంపల్లి, ఆగస్టు 14, ప్రభాతవార్త**




సింగరేణి సంస్థలో బొగ్గు గ్యాస్‌ఫికేషన్ విధానాన్ని అమలు చేయడంపై కార్మిక వర్గంలో ఆందోళనలు వ్యక్తమవుతున్నాయని సింగరేణి గని కార్మిక సంఘం (ఎస్జీకెఎస్) నాయకులు తెలిపారు. భూగర్భంలోని బొగ్గును సంప్రదాయ పద్ధతిలో తవ్వకుండా, అక్కడే నియంత్రిత విధానంలో గ్యాస్‌గా మార్చి, ఆ గ్యాస్‌ను విద్యుత్ ఉత్పత్తి తదితర అవసరాలకు వినియోగించే విధానమే బొగ్గు గ్యాస్‌ఫికేషన్. సింగరేణిలో ఈ సాంకేతికతపై పరిశీలనకు కేంద్రం నుంచి సూచనలు రావడంతో పాటు, సంస్థ కూడా గ్యాస్‌ఫికేషన్ అవకాశాలను పరిశీలిస్తున్నట్లు ఇటీవల వార్తలు వెలువడ్డాయి. గ్యాస్‌ఫికేషన్ ద్వారా బొగ్గు వనరులను మరింత సమర్థంగా వినియోగించుకోవడం, ఉత్పత్తులకు విలువను జోడించడం వంటి ప్రయోజనాలు ఉండవచ్చని భావిస్తున్నప్పటికీ, సంప్రదాయ బొగ్గు తవ్వకాల్లో కార్మికుల అవసరం తగ్గే పరిస్థితి ఏర్పడితే ఉద్యోగ భద్రతపై ప్రభావం పడే అవకాశం ఉందని సింగరేణి గని కార్మిక సంఘం ఆందోళన వ్యక్తం చేసింది. అందువల్ల గ్యాస్‌ఫికేషన్ ద్వారా సింగరేణికి వచ్చే లాభాల్లో కార్మికుల ప్రయోజనాలను కాపాడేలా ప్రభుత్వం, యాజమాన్యం స్పష్టమైన విధానాన్ని ప్రకటించాలని సంఘం డిమాండ్ చేసింది. ఉద్యోగుల ఉపాధికి ఎలాంటి నష్టం కలగకుండా హామీ ఇవ్వాలని కోరింది. సింగరేణి గని కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు అంబాల మహేందర్, ఏఐఎస్టియు రాష్ట్ర నాయకులు ఎం. పోచమల్లు మాట్లాడుతూ గ్యాస్‌ఫికేషన్‌పై సింగరేణి యాజమాన్యం కార్మిక సంఘాలతో చర్చించి, ఉద్యోగ భద్రతకు సంబంధించిన అంశాలపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. సంస్థ ఆధునిక సాంకేతికతను స్వీకరించడం స్వాగతించదగినదే అయినప్పటికీ, దాని భారాన్ని కార్మికులపై మోపకుండా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.



## ఇంటి వెనుక గంజాయి సాగు

### - నిందితుడి రిమాండ్

**నస్పూర్, ఆగస్టు 14, ప్రభాతవార్త**

ఇంటి వెనుక ఖాళీ స్థలంలో నిషేధిత గంజాయి మొక్కలను పెంచుతున్న వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు మంచిర్యాల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. రవీందర్ తెలిపారు. నస్పూర్ పట్టణంలోని గాయత్రీ నగర్ ప్రాంతానికి చెందిన బోడకుంటి ప్రభాకర్ తన ఇంటి వెనుక గల ఖాళీ స్థలంలో గంజాయి సాగు చేస్తున్నాడన్న పక్కా సమాచారంతో సీసీఎస్ నస్పూర్ ఎస్సై టి. జితేందర్ సింగ్ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. ఈ తనిఖీల్లో రెండు గంజాయి మొక్కలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు బోడకుంటి ప్రభాకర్‌పై ఎన్డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేశారు. ఈ కేసుకు సంబంధించి హాజీపూర్ ఎస్సై డి. కిరణ్ కుమార్ విచారణ చేపట్టి, నిందితుడిని రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించినట్లు సీఐ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీఐ జి. రవీందర్ మాట్లాడుతూ నిషేధిత గంజాయిని సాగు చేసినా, విక్రయించినా చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నస్పూర్ పట్టణంలో గంజాయి సాగు, విక్రయాలు లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిస్తే మంచిర్యాల రూరల్ సీఐ 8712656538, సీసీఎస్ నస్పూర్ ఎస్‌హెచ్‌ఓ 8712659390 నంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతామని ఆయన స్పష్టం చేశారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే ప్రజారోగ్య పరిరక్షణ సాధ్యం: మేయర్ ధర్ని మధుకర్

### - అల్లూరి సీతారామరాజు నగర్‌లో సమస్యల పరిశీలన, పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణ

**నస్పూర్, ఆగస్టు 14, ప్రభాతవార్త**

పరిసరాలను నిరంతరం పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారానే వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటం సాధ్యమవుతుందని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్ స్పష్టం చేశారు. కార్పొరేషన్ పరిధిలోని 32వ డివిజన్ అల్లూరి సీతారామరాజు నగర్ ప్రాంతంలో ఆయన పర్యటించారు. స్థానిక ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో భాగంగా పారిశుద్ధ్య పనులు, రోడ్ల పరిస్థితి, వీధి దీపాల నిర్వహణ తదితర అంశాలపై స్థానికులతో చర్చించారు. డివిజన్‌లో ఎలాంటి సమస్యలున్నా వెంటనే తన దృష్టికి గానీ, మున్సిపల్ అధికారుల దృష్టికి గానీ తీసుకురావాలని మేయర్ సూచించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని డివిజన్ వ్యాప్తంగా ముమ్మరంగా ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టారు. పారిశుద్ధ్య సిబ్బందితో కలిసి వీధుల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లించడంతో పాటు డ్రైనేజీలలో పూడికతీత పనులను చేయించారు. ఈ కార్యక్రమంలో మేయర్‌తో పాటు డివిజన్ ఆఫీసర్ రాజమణి, డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపతి తిరుపతి, స్థానిక కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.





## విద్యార్థులకు యంగ్ ఇండియా స్టూడెంట్ కిట్లలో షూస్ పంపిణీ

**బెల్లంపల్లి, ఆగస్టు 14, ప్రభాతవార్త**

బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ఆదేశాల మేరకు బెల్లంపల్లి పట్టణంలోని 7వ వార్డు సుభాష్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన యంగ్ ఇండియా స్టూడెంట్ కిట్ పథకం ద్వారా విద్యార్థులకు ఉచితంగా అందిస్తున్న షూస్‌ను మున్సిపల్ చైర్పర్సన్ దావ స్వాతిరమేష్‌బాబు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, వార్డు ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం 7వ వార్డులో ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారుడు పెండెం రాజు నూతనంగా నిర్మించుకున్న ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ దావ స్వాతిరమేష్‌బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారుడికి శుభాకాంక్షలు తెలిపారు.



## లక్షెట్టిపేటలో తిరంగ ర్యాలీ

**లక్షెట్టిపేట, ఆగస్టు 14, ప్రభాతవార్త**

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు తిరంగ ర్యాలీలో భాగంగా పట్టణంలోని గాంధీ చౌక్ నుండి ఉత్కూర్ చౌరస్తా వరకు వివిధ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులతో కలిసి బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి బీజేపీ శ్రేణులతో కలిసి జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం ఉత్కూర్ చౌరస్తా వద్ద విద్యార్థులతో కలిసి సామూహికంగా వందేమాతరం గీతం ఆలపించడం జరిగింది. స్వాతంత్య్ర దినోత్సవాన్ని ప్రతి దేశ భక్తితో, స్వాతంత్రం కోసం అమరులు ఆయన వారిని స్మరించుకుంటూ ఘనంగా నిర్వహించుకోవాలని రఘునాథ్ పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలని విజ్ఞప్తి చేశారు.

## కుక్కలు.. కోతులు.. దోమల దాడి

### - 52వ డివిజన్‌లో భయాందోళన

### - జన్మభూమినగర్‌లో చిన్నారిపై కోతుల దాడి

**మంచిర్యాల, ఆగస్టు 13, ప్రభాతవార్త**

మంచిర్యాల నగర కార్పొరేషన్ పరిధిలోని 52వ డివిజన్‌లో వీధి కుక్కలు, కోతుల బెడద రోజురోజుకూ మితిమీరుతోంది. మరోవైపు వర్షాకాలం కావడంతో పలు ప్రాంతాల్లో వర్షపు నీరు నిలిచిపోవడంతో దోమల వ్యాప్తి కూడా అధికమైంది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డివిజన్‌లోని పలు వీధుల్లో వీధి కుక్కలు గుంపులుగా సంచరిస్తుండటంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. ముఖ్యంగా చిన్నారులను బయటికి పంపాలంటే తల్లిదండ్రులు జంకుతున్నారు. కుక్కలు ఎప్పుడు దాడి చేస్తాయోనన్న భయంతో పిల్లలను ఒంటరిగా బయటకు పంపడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఇటీవల హైటెక్ సిటీలో కుక్కల దాడిలో ఓ చిన్నారి తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఘటనను ప్రజలు ఇంకా మరువకముందే, తాజాగా జన్మభూమి నగర్‌లో కోతుల దాడిలో మరో చిన్నారి గాయపడటం ఆందోళన కలిగిస్తోంది. చిన్నారిపై కోతులు దాడి చేయడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు.వరుస ఘటనలతో చిన్నారుల భద్రతపై తల్లిదండ్రుల్లో భయాందోళన నెలకొంది. హైటెక్ సిటీ,జన్మభూమి నగర్‌తో పాటు డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో కోతులు గుంపులుగా సంచరిస్తూ ఇళ్లలోకి చొరబడుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. ఇక వర్షాలకు పలు ప్రాంతాల్లో నీరు నిలిచిపోవడంతో దోమల విపరీతంగా పెరుగుతున్నాయి. ఉదయం, సాయంత్రం వేళల్లో దోమల బెడద అధికంగా ఉంటోందని స్థానికులు పేర్కొంటున్నారు. దీంతో ప్రజారోగ్యంపై ఆందోళన వ్యక్తమవుతోంది. కుక్కలు.. కోతులు.. దోమలు.. మూడు సమస్యలతో ప్రజలు సతమతం అవుతున్నా అధికారులు తగిన స్థాయిలో స్పందించడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీధి కుక్కల నియంత్రణకు చర్యలు చేపట్టడంతో పాటు కోతులను పట్టుకుని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని కోరుతున్నారు. అదేవిధంగా నిల్వ నీటిని తొలగించి, మురుగు కాలువలను శుభ్రం చేయడంతో పాటు దోమల నివారణకు విస్తృతంగా మందుల పిచికారీ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. చిన్నారులపై జరుగుతున్న దాడులను దృష్టిలో ఉంచుకుని అధికారులు తక్షణమే స్పందించాలని కోరుతున్నారు. ఇప్పటికైనా నగర పాలక సంస్థ అధికారులు 52వ డివిజన్‌పై ప్రత్యేక దృష్టి సారించి కుక్కలు, కోతులు, దోమల బెడదను అరికట్టాలని.. ప్రజలకు, ముఖ్యంగా చిన్నారులకు భద్రత కల్పించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.



# వినూత్న భోధనే ఆయన లక్ష్యం...

**- శోధకుడు...బోధకుడు - ఆయనే.. జీవశాస్త్ర ఉపాధ్యాయుడు వడ్లూరి రాజేష్**





వాంకిడి, ఆగస్టు 14, ప్రభాతవార్త :

బోధించే ఉపాధ్యాయులు.. ఎందరో ఉంటారు....అందులో కొందరే...విద్యార్థుల భవిష్యత్తు లక్షంగా పాఠాలను చెపుతూఆకట్టు కుంటారు..వినూత్న భోదన ఆయన లక్ష్యంశోద కుడు భోదకుడు ఆయనే జీవశాస్త్ర ఉపాధ్యాయుడు వడ్లూరి రాజేష్... సైన్స్ అంటేనే సంక్లిష్టంగా భావిస్తారు విద్యార్థులు దానిని సరళతరం చేస్తూ బోధించే విధానం చాలా ముఖ్యం దానికి రెండే రెండు విధానాలు ఒకటి ఐసిటి ద్వారా యానిమేషన్ చిత్రాలతో రెండవది ఏదైనా ప్రత్యేక విధానాల ద్వారా బోధిస్తే అర్థమవుతుంది. వినూత్న బోధనలతో విద్యార్థులు సైన్స్‌పై పట్టు సాధించేలా ఈ యానా కృషి చేస్తున్నారు ...వాంకిడి మండలంనకు చెందిన జీవశాస్త్రం ఉపాధ్యాయుడు వడ్లూరి రాజేష్...అతడు ప్రస్తుతం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నారు జీవశాస్త్ర ఉపాధ్యాయుడు వడ్లూరి రాజేష్... సైన్స్ అంటేనే సంక్లిష్టంగా భావిస్తారు విద్యార్థులు దానిని సరళతరం చేస్తూ బోధించే విధానం చాలా ముఖ్యం దానికి రెండే రెండు విధానాలు ఒకటి ఐసిటి ద్వారా యానిమేషన్ చిత్రాలతో రెండవది ఏదైనా ప్రత్యేక విధానాల ద్వారా బోధిస్తే అర్థమవుతుంది. వినూత్న బోధనలతో విద్యార్థులు సైన్స్ పై పట్టు సాధించేలా ఈ యానా కృషి చేస్తున్నారు. వాంకిడి మండలంనకు చెందిన జీవశాస్త్రం ఉపాధ్యాయుడు వడ్లూరి రాజేష్...అతడు ప్రస్తుతం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నారు జీవశాస్త్రాన్ని సరళంగా బోధిస్తూ విద్యార్థులను తీర్చిదిద్దుతున్నారు. దాదాపు 200 కు పైగా లో కాస్ట్ నో కాస్ట్ బోధన ఉపకరణాలను తయారుచేశారు.. వీటితో బోధనను చేస్తు న్నారు. టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్లో ఎంపికై దాదాపు రెండుసార్లు మహబూబ్‌నగర్ కామారెడ్డి జిల్లాలో ప్రదర్శనలో ..ప్రదర్శించారు .. మెటీరియల్ కొమరం భీం జిల్లాలో స్వతంత్ర దినోత్సవం మరియు గణతంత్ర దినోత్సవం వేడుకలలో పెరేడ్ గ్రౌండ్లో ప్రదర్శనలో ఉంచబడి రాష్ట్ర శాసనసభ డిప్యూటీ స్పీకర్ బండ ప్రకాష్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దౌత్రే,అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి, డేవిడ్ చేప్రశంసలు పొందినారు. అంతర్గత అవయవాలను అర్థం చేయించడానికి మరో ప్రత్యక్ష పద్ధతి ద్వారా టీషర్ట్లపై అంతర్గత అవయవాలను ముద్రించి విద్యార్థులకు అర్థమయ్యేలా బోదించటం లాంటి చర్యలు..ఆకట్టుకొంటున్నాయి,ఎనిమిదో తరగతి నుండి వ్యవసాయం పనిముట్లు పాఠ్యాంశాన్ని అర్థం చేయించడానికి విద్యార్థులను పొలంలోకి తీసుకువెళ్లి రైతు శ్రమను వ్యవసాయం విలువను వ్యవసాయంలోని కష్ట నష్టాలను ప్రత్యక్ష అనుభవం పొందేలా బోధిస్తున్నారు. ఇలా వివిధ రకాలైన వ్యవస్థలను తెలుసుకోవడానికి ప్రత్యక్ష పద్ధతి పాటిస్తున్నారు. జీవశాస్త్రం అనగానే లర్నింగ్ బై డూయింగ్ అలాంటప్పుడు తను పనిచేస్తున్న పాఠశాల జిల్లా పరిషత్ జనకాపూర్ లో సైన్స్ ల్యాబ్ కొరత ఉండేది ఒక తరగతి గదిలో ఒక మూలన కొన్ని వస్తువులు మాత్రమే సైన్స్ పరికరాలు ఉండేవి. ఇది గమనించిన ఆయన ప్రధానోపాధ్యాయులు ఉదయ బాబుతో మాట్లాడి తన పాఠశాలలో శిథిల వ్యవస్థలో ఉన్న ఒక తరగతి గదిని తానే స్వయంగా ఇంకొక ఉపాధ్యాయుని సహకారంతో సిమెంట్ పని, వైరింగ్, సున్నం సైన్స్ సంబంధిత బొమ్మలను పెయింటర్ తో పెయింటింగ్ చేయించి మంచి ఆకర్షణీయమైన జీవశాస్త్రం ల్యాబ్‌ను తయారు చేయించారు. కోమరం భీం జిల్లాలోనే ఏకైక బయోసైన్స్ ల్యాబ్ . దీనికి గాను దాదాపు 50 వేల రూపాయలు తానే స్వయంగా ఖర్చు చేయటం తనకున్న ఉదర స్వభావాన్ని చాటుతోంది ప్రస్తుతం అందులో సైన్స్ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. విద్యార్దులను ప్రతి సంవత్సరం కో కారికులర్ యాక్టివిటీస్ సైన్స్ డ్రామా, సైన్స్ సెమినార్ , సైన్స్ ఎగ్జిబిషన్ లాంటి వాటిలో శిక్షణను ఇచ్చి రాష్ట్ర స్థాయిలో ఎంపికకు దోహద ప డుతారు..గతంలో ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ జి.రమేష్ చేతుల మీదుగా ప్రశంస పత్రమును అభినందనలు పొందినారు.. విద్యార్థులను వివిధ పోటీ పరీక్షల్లో పాల్గొనేలా చేస్తూ వారి భవిష్య జీవితానికి మంచి బాట వేస్తున్నారు. ఆయన కృషి మూలంగా ఎస్సీఈఆర్టీ ఈ మ్యాగ్జిన్ ఎడూస్యూర్ లో బడి మనదే బడి బాధ్యత మనదే అనే శీర్షికన ప్రచురితం అయినది. అలాగే తన విద్యార్థుల సక్సెస్ స్టోరీ గైడ్ గా ఎన్జిసి వారి ఈ మ్యాగజిన్ హరిత భారత తెలంగాణ లో కూడా ప్రచరితం కావటం కోసమేరుపు కొమరం భీం జిల్లాలోని వివిధ పాఠశాలలో ప్రేరణ తరగతులు ఇచ్చి జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే మరియు జిల్లా అభివృద్ధి అధికారి ఏ భాస్కర్ చేతులమీదుగా సన్మానం ప్రశంస పత్రం పొందారు ఇంకా ఉపాధ్యాయ రిసోర్స్ పర్సన్ గా రాష్ట్రస్థాయిలో, జిల్లా స్థాయిలో ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం జరుగుతోంది. విద్యార్థులకు మంచి గైడ్ గా, యువతకు మార్గ నిర్దేశం చేస్తూ ఉపాధ్యాయ శిక్షకుడిగా ఎంతోమందికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు.









## సీపీఐ ఆధ్వర్యంలో చెన్నూరులో పాదయాత్ర

చెన్నూరు, ఆగస్టు 14, ప్రభాతవార్త

సీపీఐ పోరుబాట కార్యక్రమంలో భాగంగా మంచిర్యాల జిల్లా చెన్నూరు పట్టణంలో పార్టీ పిలుపు మేరకు పట్టణంలో పాదయాత్ర నిర్వహించారు. సిపిఐ మండల కార్యదర్శి నేన్నెల సమ్మయ్య ఆధ్వర్యంలో చేపట్టిన ఈ పాదయాత్ర కొత్తగూడెం, అంబేద్కర్ చౌక్, గాంధీ చౌక్, కోటపల్లి బస్‌స్టాప్ వరకు సాగించి అనంతరం స్థానిక పార్టీ కార్యాలయం ఎదుట పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి ఆర్థిక సహాయం అందజేత

జన్నారం, ఆగస్టు 14, ప్రభాతవార్త

జన్నారం మండలంలోని మురిమడుగు గ్రామం సత్యసాయి కాలనీకి చెందిన మంతిని రాజు గత కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడుతూ ఉండడంతో సత్య సాయి కాలనీ యూత్, కాలనీవాసులు రూపాయలు 11500 పోగు చేసి ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం శుక్రవారం ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన మంతిని రాజు అందరితో చేదోడు వాదోడుగా ఉండేవాడని, అటువంటి వ్యక్తి నేడు అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నాడని కావున దాతలు ముందుకు వచ్చి తోచినంత సహాయం చేయాలని కోరారు.

## 17న ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిస్ మేళా

జన్నారం, ఆగస్టు 14, ప్రభాతవార్త

జన్నారం మండల కేంద్రంలోని ఐటిఐ ఎటిసి సెంటర్ లో ఈ నెల 17న ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిస్ మేళా నిర్వహించబడునని కళాశాల ప్రిన్సిపాల్ వై రమేష్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 17న నిర్వహించే మేళాలో రానే మద్రాస్ ప్రైవేట్ లిమిటెడ్, ఎల్ అండ్ టి కన్స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలు పాల్గొంటున్నాయని తెలిపారు. ఎం.ఎన్.సి కంపెనీలో అప్రెంటిస్/ ఉద్యోగ అవకాశాలు పొందేందుకు ఇదొక అరుదైన అవకాశం అని, జిల్లా ప్రభుత్వ ఐటీఐ ఎటిసి ఉత్తీర్ణులైన విద్యార్థులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కావున అర్హులైన వారు ఈ మేళాలో పాల్గొని ఉద్యోగం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు.

## దుస్తులు, బూట్లు పంపిణీ చేసిన సర్పంచ్ సాహెబ్‌రావు

సారంగాపూర్, ఆగస్టు 14, ప్రభాతవార్త:



మండలంలోని కంకేట గ్రామంలో సర్పంచ్ సాహెబ్‌రావు ఆధ్వర్యంలో విద్యార్థులకు దుస్తులు, బూట్లు పంపిణీ చేశారు. స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు దుస్తులను అందజేశారు. అనంతరం ప్రాథమిక పాఠశాలలో ప్రభుత్వం మంజూరు చేసిన బూట్లను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పౌష్టికాహార కిట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

**క్షయ వ్యాధిగ్రస్తులకు అండగా లయన్స్ క్లబ్... పౌష్టికాహార కిట్ల పంపిణీ**

**25 మంది రోగులకు అందిన ఆసరా... స్వచ్ఛంద సేవకు వైద్యశాఖ కృతజ్ఞతలు**



మంచిర్యాల, ఆగస్టు14, ప్రభాతవార్త

మంచిర్యాల మండలంలోని 25 మంది క్షయ వ్యాధిగ్రస్తులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పౌష్టికాహార కిట్లను పంపిణీ చేశారు. భగత్ సింగ్ నగర్‌లోని లయన్స్ క్లబ్ ఆడిటోరియంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ కిట్లను అందజేశారు.స్వచ్ఛందంగా ముందుకొచ్చిన లయన్స్ క్లబ్ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం అందించేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన లయన్స్ క్లబ్ సభ్యులకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ తరఫున డాక్టర్ నరేందర్ రాథోడ్ ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలోని దాతలు, స్వచ్ఛంద సంస్థలు ఇదేవిధంగా ముందుకు వచ్చి తోడ్పాటు అందిస్తే వ్యాధిగ్రస్తులను త్వరగా కోలుకునేలా చేయవచ్చని పేర్కొన్నారు. ప్రభుత్వం క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించి, నమోదు చేసి మందులు అందించడంతో పాటు ప్రతినెలా వెయ్యి రూపాయల ఆర్థిక సాయం అందిస్తోందని, ఎన్జీవోలు, దాతల సహకారంతో పౌష్టికాహార కిట్లు కూడా అందిస్తే రోగుల్లో రోగనిరోధక శక్తి పెరిగి, ఇతర వ్యాధుల బారిన పడకుండా ఉంటారని వైద్యాధికారి వివరించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, వెంకటేశ్వరరావు, మధుసూదన్ రెడ్డి, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్కా వెంకటేశ్వర్, సీహెచ్ఓలు నాందేవ్, శ్రీనివాస్, అల్లాడి శ్రీనివాస్, క్షయ వ్యాధి సమన్వయకర్త సురేందర్, సాయి రెడ్డి, ఎస్టీఎస్‌లు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను సందర్శించిన అదనపు కలెక్టర్

## అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని అధికారులకు సూచన

**చెన్నూరు, ఆగస్టు 14, ప్రభాతవార్త**



ప్రభుత్వ విద్యా సంస్థలలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా విద్యాధికారి పి.చంద్రయ్య అన్నారు. శుక్రవారం జిల్లాలోని చెన్నూరు మండలం సోమనపల్లిలో కొనసాగుతున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను డి.ఈ.ఈ., ఈ డబ్ల్యుఐడిసి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల పంచాయతీ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యా వ్యవస్థ బలోపేతానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని, ఈ క్రమంలో నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. అభివృద్ధి పనులలో ఏమైనా ఇబ్బందులు తలెత్తినట్లయితే వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామంలో పంట కుంట మార్కింగ్ పనులను పరిశీలించి నిబంధనల ప్రకారం లక్ష్యాలను సకాలంలో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం భీమారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి పాఠశాలలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, వంటశాల, పారిశుధ్యం, మధ్యాహ్న భోజనం నాణ్యత, పరిసరాలను పరిశీలించి అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులు, గుత్తేదారును ఆదేశించారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలు, విద్యా బోధన, వసతి, భోజనం నాణ్యత అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. బేస్ లైన్ టెస్ట్ ఫలితాల ఆధారంగా విద్యార్థుల విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని, పరిశుభ్రత ఆవశ్యకతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని, హాజరు పట్టికలు, నిర్వహణ రికార్డులను క్రమబద్ధంగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు అన్నప్రాసన

**తాండూర్, ఆగస్టు 14, ప్రభాతవార్త :**

మండలంలోని మాదారం 5 అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. మాదారం సర్పంచ్ కుసనపల్లి లక్ష్ముుుు్మణ్ ఉప సర్పంచ్ షోరూం దామోదర్ రెడ్డి చిన్నారులకు అన్నప్రాసన చేశారు. అనంతరం మదర్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యురాలు మీస లలిత, అంగన్వాడీ టీచర్లు నడపల్లి యాదలక్ష్మి, కుసనపల్లి మీనా, పంచాయతీ సెక్రెటరీ శ్రీవాణి, నాయకులు వెంకటేశ్వర్లు,లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.



ఎంసిపి పై రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏవో సుష్మ

## పంటల సాగు విధానాలపై అవగాహన పెంచుకోవాలి

### - మండల వ్యవసాయ శాఖ అధికారి సుష్మ

**తాండూర్, ఆగస్టు 14, ప్రభాతవార్త :**

పంటల సాగు విధానాల ఆధారితపై రైతులు అవగాహన పెంచుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి సుష్మ అన్నారు. పత్తి ఉత్పాదకత పెంపు మిషన్ (ఎంసిపి) పై శుక్రవారం కొత్తపల్లి రైతు వేదిక, రైతు పొలంలో రైతులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. ఏవో మాట్లాడుతూ పత్తి పంటలో సరైన సాగు పద్ధతులు, మొక్కలు పెరుగుదల, నియంత్రణ, క్లిప్పింగ్ పద్ధతి, చీడపీడల నివారణ, సమగ్ర పోషక యాజమాన్యం తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాల్లో మండల వ్యవసాయ విస్తరణ అధికారులు వెంకటేష్, రాకేష్, మోనిక, రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఏకరూప దుస్తులు, బూట్లు పంపిణీ

**తాండూర్, ఆగస్టు 14, ప్రభాతవార్త :**

తాండూర్ మండలం నీలాయపల్లి గ్రామ పంచాయతీలోని వడ్డెర కాలనీలో గల ప్రభుత్వ పాఠశాల, అంగన్వాడీ కేంద్రం విద్యార్థులకు శుక్రవారం ఏకరూప దుస్తులు, బూట్లు పంపిణీ చేశారు. ఈ సంర్పంచ్ పోలవేణి తిరుపతి మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులపై ఆర్థిక భారం పడకుండా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, పుస్తకాలు, ఏకరూప దుస్తులు, బూట్లు ఉచితంగా ఇస్తున్నదన్నారు.ప్రైవేటు విద్యా సంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించి మెరుగైన విద్యను అందిస్తూ పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నగేష్, పోషక్క, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంజుల, అంగన్వాడీ టీచర్ ఉమా, తదితరులు పాల్గొన్నారు.గోపాల్‌నగర్‌లో......తాండూర్ మండలంలోని గోపాల్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో సర్పంచ్ గాట్ల నర్సయ్య విద్యార్థులకు బూట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ద బోయిన శంకర్, పంచాయతీ సెక్రటరీ సౌందర్య, స్కూల్ కమిటీ చైర్మన్ మల్లేశ్వరి, ఉపాధ్యాయులు ఆనంద్, స్రవంతి పాల్గొన్నారు.



విద్యార్థులకు బూట్లు పంపిణీ చేస్తున్న సర్పంచ్ తిరుపతి



## మండల స్థాయి ప్రజావాణి సమర్ధవంతంగా నిర్వహించాలి

### - మంచిర్యాల జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్

**నస్పూర్, ఆగస్టు 14, ప్రభాతవార్త**

ఈనెల 17వ తేదీ నుండి ప్రారంభం కానున్న మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహించాలని మంచిర్యాల జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భావన సమావేశ మందిరంలో ప్రజావాణి పర్యవేక్షకులు శ్రావణ్, ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ సునీల్, హెచ్‌హెచ్‌ఆర్‌పి సుమన్‌లతో కలిసి జూనియర్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ మండల స్థాయిలో ప్రజల నుంచి సమస్యలు, ఫిర్యాదులను స్వీకరించి వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేసి, సంబంధిత శాఖలకు పంపించి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. డేటా ఎంట్రీ, ఫిర్యాదుల నమోదు, రసీదు జారీ, వివరాల నమోదు తదితర సాంకేతిక అంశాలపై సాంకేతిక శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు పారదర్శకమైన, వేగవంతమైన సేవలు అందించడమే ప్రజావాణి కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దేశ నిర్మాణంలో భాగస్వాములం అవుదాం

### - బీజేపీ మండల అధ్యక్షుడు పోరెడ్డి శ్రీనివాస్

**బజార్‌హత్నూర్, ఆగస్టు 14, ప్రభాతవార్త:**



స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని "దేశ నిర్మాణంలో మనమంతా భాగస్వాములం అవుదాం" అనే నినాదంతో బజార్‌హత్నూర్ మండల కేంద్రంలో శుక్రవారం ఘనంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు.స్థానిక శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, యువకులు, గ్రామస్థులు చేతుల్లో జాతీయ జెండాలు పట్టుకుని ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు. దేశభక్తి, జాతీయ సమైక్యత, క్రమశిక్షణ, దేశసేవపై అవగాహన కల్పిస్తూ ఈ కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు పోరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ.. యువతలో దేశభక్తి, సామాజిక బాధ్యత, జాతీయ సమైక్యతా భావాలను పెంపొందించడమే ఈ ర్యాలీ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. దేశ ప్రగతిలో యువత కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బజార్ హత్నూర్ సర్పంచ్ సాయన్న, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటరమణ, నాయకులు నాగ్ నాథ్, రాజన్న, బాల మోహన్, వెంకన్న, కేవల్ సింగ్, కొత్త శంకర్, ఉత్తం, బొడ్డు బోజన్న, వినాయక్, నంది నర్సయ్య, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు జన్మదిన వేడుకలు

### - చిన్నారులకు గొడుగుల పంపిణీ

**నస్పూర్, ఆగస్టు 14, ప్రభాతవార్త**



మంచిర్యాల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు ఆగస్టు 15న జరుపుకోనున్న జన్మదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం నస్పూర్ మండలంలో ముందస్తు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. సింగపూర్ మాజీ సర్పంచ్ మల్లెత్తుల రాజేంద్రపాణి, మాజీ ఎంపీటీసీ లాట్కూరి రాజలింగు ఆధ్వర్యంలో ఆర్.కే6 అంగన్‌వాడీ కేంద్రాలలో చిన్నారులకు గొడుగుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీబీజీకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి హాజరై చిన్నారులకు గొడుగులను అందజేశారు. ప్రజాసేవలో ముందుండే నాయకుల జన్మదినాన్ని ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని అంగన్‌వాడీ కేంద్రాల చిన్నారులకు ఉపయోగపడేలా గొడుగులు అందించడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ గుమ్మడి శ్రీనివాస్, ట్రస్మా ఉపాధ్యక్షుడు రేగేడ్ల ఉపేందర్, భవాని శ్రీను, నాయకులు సందినేని సతీష్ యాదవ్, పూదరి కుమార్, గోపతి తిరుపతి, రాజేశ్వర్ రెడ్డి, నరేష్, రమేష్, దాసరి మధు, అచల్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి నిరుపేద కుటుంబానికి సొంతింటి కల నెరవేరుతుంది

### - మంచిర్యాల మేయర్ ధర్ని మధుకర్

**నస్పూర్, ఆగస్టు 14, ప్రభాతవార్త**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ప్రతి నిరుపేద కుటుంబానికి సొంతింటి కల నెరవేరుతుందని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధరణి మధుకర్ పేర్కొన్నారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 10వ డివిజన్‌లో లబ్ధిదారులు శీలం గట్టక్క, గట్టయ్య దంపతులు పూర్తి చేసుకున్న నూతన ఇందిరమ్మ గృహ ప్రవేశ మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఇంటిని ప్రారంభించి, లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ రాచకొండ గోపాల్ రావు, హౌసింగ్ బోర్డు అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## అర్హులైనవారు చేయూత పింఛన్లకు దరఖాస్తు చేసుకోవాలి

**కెరమెరి, ఆగస్టు 13, ప్రభాతవార్త:**

అర్హులైన ప్రతి ఒక్కరు చేయూత పింఛన్లకు దరఖాస్తు చేసుకోవాలని సర్పంచ్ పెందోర్ ఆనందరావు సూచించారు. శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన గ్రామ సభలో అయన మాట్లాడారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నామన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న చేయూత పింఛన్లకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని పేర్కొన్నారు. అర్హులైన వింతంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, బీడీ, చేనేత కార్మికులు, ఫైలేరియా, డయాలసిస్ వ్యాధిగ్రాస్తులు ఈనెల 31 వరకు గ్రామపంచాయతీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం వృద్ధాప్య పింఛన్ దరఖాస్తుకు ప్రభుత్వం నుండి అధికారిక ఆదేశాలు లేనందున దరఖాస్తులు స్వీకరించడం లేదన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఇర్ఫాన్, ఉప సర్పంచ్ శ్రీకాంత్, వార్డు సభ్యులు ఆత్రం రాజు, గేడం మాన్కు, రాథోడ్ సాగర్, బాంనే శ్రీకాంత్, అబ్దుల్ సమాద్, షైక్ ఫారిద్, ఆత్రం మంజుల, కారోబార్ వెంకన్న, ప్రజలు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ప్రహరీ, రోడ్డు సౌకర్యం కల్పించాలి

**ఆసిఫాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త :**

జనకాపూర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ప్రహరీ గోడ నిర్మించడంతో పాటు బీటీ రోడ్డు సౌకర్యం కల్పించాలని పీడీఎస్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జగజంపుల తిరుపతి శుక్రవారం డిమాండ్ చేశారు. ఈ మేరకు పీడీఎస్యూ ఆసిఫాబాద్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలకు కేటాయించిన సుమారు 10 ఎకరాల భూమిలో ప్రస్తుతం రెండున్నర ఎకరాలు మాత్రమే మిగిలాయని, మిగతా భూమి ఆక్రమణకు గురైందని ఆరోపించారు. కళాశాల స్థలాన్ని పరిరక్షించేందుకు తక్షణమే ప్రహరీ నిర్మించాలని, విద్యార్థుల సౌకర్యార్థం రోడ్డు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్యూ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# పాలన వైఫల్యంతోనే బీఆర్ఎస్‌కు మూడో స్థానం

### ప్రజలు తిరస్కరించినా బీఆర్ఎస్ నేతలకు బుద్ధి రాలేదు.. బీజేపీపై ఆరోపణలు అవగాహన రాహిత్యమే

**మంచిర్యాల,ఆగస్టు 13, ప్రభాతవార్త**

బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి, జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్‌లపై బీఆర్ఎస్ నాయకులు చేసిన ఆరోపణలను బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎనగందుల కృష్ణమూర్తి తీవ్రంగా ఖండించారు. శుక్రవారం మంచిర్యాలలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ నేతలు అవగాహన రాహిత్యంతో బీజేపీపై అనాలోచిత ఆరోపణలు చేయడం సరికాదని అన్నారు. అభివృద్ధిపై ఎక్కడైనా చర్చకు బీజేపీ సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. అభివృద్ధి చేశామని చెప్పుకున్న బీఆర్ఎస్‌ను గత ఎన్నికల్లో ప్రజలు మూడో స్థానానికి పరిమితం చేశారని విమర్శించారు. మంచిర్యాలలోని తల్లి, శిశు ఆసుపత్రి పరిస్థితి నేటికీ గర్భిణులు, బాలింతలకు ఇబ్బందులు కలిగిస్తోందని, అభివృద్ధి పేరుతో చేపట్టిన పనుల్లో లోపాలపై ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ఓటమి తర్వాత బీఆర్ఎస్ నాయకులు కొంతకాలం ప్రజలకు దూరంగా ఉన్నారని, రఘునాథ్ వెరబెల్లి మాత్రం గెలుపోటములను సహజంగా స్వీకరించి అధికారం ఉన్నా లేకపోయినా ప్రజల పక్షాన నిలుస్తున్నారని తెలిపారు. కార్యకర్తలకు అండగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడుతున్నారని పేర్కొన్నారు. బీజేపీలో పదవులు కుటుంబ వారసత్వంగా రావని, పార్టీ సిద్ధాంతాల కోసం చిన్ననాటి నుంచే పనిచేసిన వారు అంచెలంచెలుగా ఎదుగుతారని అన్నారు. జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ అలాంటి నాయకుడేనని తెలిపారు. రఘునాథ్ వెరబెల్లి, వెంకటేశ్వర్ గౌడ్‌లపై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని హెచ్చరించారు. హిందుత్వం బీజేపీ సిద్ధాంతమని, అయితే మతాల మధ్య విభేదాలు సృష్టించడం తమ లక్ష్యం కాదని కృష్ణమూర్తి స్పష్టం చేశారు. అన్ని వర్గాలను ఒక్కతాటిపైకి తీసుకెళ్లడమే బీజేపీ ధ్యేయమని తెలిపారు. ఈ సమావేశంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ వివిధ జోన్ల అధ్యక్షులు అమీర్‌శెట్టి రాజ్‌కుమార్, రంగ శ్రీశైలం, సత్రం రమేష్, బొట్ల సత్యం, సామిరెడ్డి, నేరడికొండ శ్రీనివాస్, బింగి సత్యనారాయణ, చిరంజీవి, నల్లపు రమేష్, శ్రీకాంత్, ఆడేపు రాజబాబు, ఠాకూర్‌సింగ్, తరుణ్‌సింగ్, తోటి సరస్వతి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి నాయకులు



## జాతీయ జెండా ఎగురవేసి దేశ ఐక్యతను చాటి చెప్పాలి

### - బిజెపి నాయకుల పిలుపు

**తాండూర్, ఆగస్టు 14, ప్రభాతవార్త :**

ప్రతి భారతీయుడు తమ ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేసి దేశా ఐక్యతను చాటి చెప్పాలని బిజెపి నాయకులు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో శుక్రవారం బిజెపి ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ బ్యాంక్ వద్ద గల జాతీయ రహదారి అండర్ బ్రిడ్జి నుండి ఐబి చౌరస్తా అండర్ బ్రిడ్జి వరకు నాయకులు, యువకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు జాతీయ జెండాలు పట్టుకొని దేశభక్తి నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. 500 మీటర్ల భారీ జాతీయ జెండాతో విద్యా భారతి, సెయింట్ థెరీసా పాఠశాల విద్యార్థులు నిర్వహించిన ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ యాత్ర నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు దూడపాక భరత్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యాల ఏమాజీ, జిల్లా కార్యదర్శులు రామగౌని మహీధర్ గౌడ్, రాచర్ల సంతోష్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు చిలుముల శ్రీకృష్ణదేవరాయలు, జిల్లా మాజీ ఉపాధ్యక్షులు పులగం తిరుపతి నాయకులు తుకారాం, పుట్ట కుమార్, చిరంజీవి, ఏముర్ల ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

## అండర్ బ్రిడ్జి కింద దుకాణాలు, వాహనాలకు పార్కింగ్‌కు అనుమతి లేదు

### - తాండూర్ ఎస్సై ప్రసాద్ రావు

**తాండూర్, ఆగస్టు 14, ప్రభాతవార్త :**

మండల కేంద్రంలోని ఐబి జాతీయ రహదారి అండర్ బ్రిడ్జి కింద దుకాణాలకు, వాహనాల పార్కింగ్ కు ఎలాంటి అనుమతి లేదని తాండూర్ ఎస్సై ప్రసాదరావు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఐబి అండర్ బ్రిడ్జి కింద నిత్యం రాకపోకలు సాగించే వాహనాలు, ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు పోలీసు శాఖ, హైవే సిబ్బంది సమన్వయంతో కలిసి వ్యాపార దుకాణాలు, వాహనాల పార్కింగ్ ను తొలగించడం జరిగిందన్నారు. మంచిర్యాల, ఆసిఫాబాద్, కాగజ్ నగర్ వెళ్లే ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ,ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా ప్రయాణికుల సౌకర్యార్థాన్ని దృష్టిలో పెట్టుకొని దుకాణాలు, వాహనాల పార్కింగ్ ను తొలగించామన్నారు. అండర్ బ్రిడ్జి కింద ఎటువంటి దుకాణ సముదాయాలను ఏర్పాటు చేయరాదని, వాహనాలను పార్కింగ్ చేయకూడదని సూచించారు. దుకాణాలు ఏర్పాటు, వాహనాలు పార్కింగ్ చేసిన జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరు పోలీసు శాఖ సూచనలు, నియమ నిబంధనలు పాటించి ట్రాఫిక్ కు, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా సహకరించాలని ఎస్సై విజ్ఞప్తి చేశారు.



## అడెల్లి పోచమ్మ ఆలయ హుండీ లెక్కింపు

**సారంగాపూర్, ఆగస్టు 14, ప్రభాతవార్త:**

మండలంలోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం అడెల్లి మహాపోచమ్మ ఆలయ హుండీ లెక్కింపు శుక్రవారం నిర్వహించారు. ఆలయ కార్యనిర్వాహకాధికారి భూమయ్య, సహాయ కమిషనర్ సుదర్శన్, కదిలి ఈవో రాకేష్, ఎస్‌బీఐ అధికారుల ఆధ్వర్యంలో భక్తుల సమక్షంలో ఈ లెక్కింపు చేపట్టారు. గత నాలుగు నెలల కాలానికి గాను హుండీ ద్వారా రూ.58,41,141 ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు. దీంతో పాటు 18 తులాలు మిశ్రమ బంగారం, 3 కిలోల 50 గ్రాముల వెండి సమకూరిందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ అబ్దుల్ ఆది, అడెల్లి సర్పంచ్ సాయన్న, మాజీ డైరెక్టర్లు, మాజీ ఛైర్మన్ రాజేశ్వర్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మాధవరావు, అనసూయ రాజేశ్వర్ రావు, సాయిబాబా, ఏఎస్ఐ రాజగౌడ్, పోలీస్ సిబ్బంది, కౌట్ల (బి), సారంగాపూర్, స్వర్ణ, జెవిలి గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

## వేమనపల్లిలో ఘనంగా తిరంగా ర్యాలీ

**వేమనపల్లి, ఆగస్టు 14, ప్రభాతవార్త**

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా వేమనపల్లి మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో శుక్రవారం తిరంగా ర్యాలీ ఉత్సాహంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు ఏటా రవికుమార్ ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీలో నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, యువత, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జాతీయ జెండాలు చేతబూని దేశభక్తి నినాదాలతో ప్రధాన వీధుల్లో ర్యాలీ చేపట్టారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు అడే ప్రేమ్‌సింగ్ మాట్లాడుతూ ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని చాటుకోవాలని పిలుపునిచ్చారు.



తిరంగా ర్యాలీలో పాల్గొన్న బీజేపీ నాయకులు, విద్యార్థులు



## బెల్లంపల్లి 3వ వార్డులో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలి

### - మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేసిన కౌన్సిలర్ బెడ్డల సౌజన్య

**బెల్లంపల్లి, ఆగస్టు 14, ప్రభాతవార్త**

బెల్లంపల్లి పట్టణంలోని 3వ వార్డు అంబేద్కర్‌నగర్, రవీంద్రనగర్ పరిధిలోని మూడు లైన్లలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని కోరుతూ కౌన్సిలర్ బెడ్డల సౌజన్య విజయ్‌కుమార్ బస్తీ ప్రజలతో కలిసి మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. వార్డులోని మెయిన్ రోడ్ లైన్‌లో పీరీల బంగ్లా నుంచి గాదం సంపత్ ఇంటి వరకు, గోలెం కిరణ్ ఇంటి నుంచి ముత్తె అనిల్ ఇంటి వరకు, ఆర్పీ ప్రమీల ఇంటి నుంచి సరస్వతి ఇంటి వరకు విద్యుత్ స్తంభాలు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రాత్రి వేళల్లో వీధులు పూర్తిగా చీకటిగా ఉండటంతో మహిళలు, చిన్నారులు బయటకు రావడానికి భయపడుతున్నారని పేర్కొన్నారు. బస్తీ ఏర్పడి సుమారు 30 సంవత్సరాలు గడిచినా ఇప్పటికీ అన్ని ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు కాలేదని తెలిపారు. ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ కౌన్సిలర్ బెడ్డల సౌజన్య విజయ్‌కుమార్ బస్తీ ప్రజలతో కలిసి మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం మున్సిపల్ చైర్‌పర్సన్ దావా స్వాతి రమేష్ బాబును కలిసి సమస్యను వివరించారు. స్పందించిన కమిషనర్, చైర్‌పర్సన్ త్వరలోనే సమస్యను పరిష్కరించి మూడు లైన్లలో కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. 3వ వార్డు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని కౌన్సిలర్ బెడ్డల సౌజన్య విజయ్‌కుమార్ తెలిపారు.

## రైతులు ఒకే పంటపై ఆధార పడవద్దు

### - ప్రకృతి వ్యవసాయంతో నేల ఆరోగ్యం

### - రైతులకు సూచించిన మండల వ్యవసాయ అధికారిణి యామిని

**చెన్నూరు, ఆగస్టు 14, ప్రభాతవార్త**

రైతులు ఒకే రకమైన పంటపై ఆధారపడకుండా వివిధ రకాల పంటలను సాగు చేయడం ద్వారా అధిక ఆదాయం పొందవచ్చని చెన్నూరు మండల వ్యవసాయ అధికారిని యామిని అన్నారు. మంచిర్యాల జిల్లా చెన్నూరు మండలం ఎర్రగుంటపల్లి గ్రామంలో ఆత్మ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ఒకే పంటపై ఆధార పడవద్దని, పంటల మార్పిడి విధానాన్ని పాటించడంతో పాటు, వాతావరణ పరిస్థితులు, నేల స్వభావం, మార్కెట్ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని పంటలను ఎంపిక చేసుకోవాలని తెలిపారు. వివిధ రకాల పంటల సాగుతో పంట నష్టాల ప్రభావాన్ని తగ్గించుకోవచ్చని, ఆదాయాన్ని పెంచుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. రైతులు వ్యవసాయ శాఖ అందించే సలహాలు, సూచనలు పాటిస్తూ ఆధునిక సాగు పద్ధతులను పాటించాలని సూచించారు. ఏఈఓ శివరంజని మాట్లాడుతూ రసాయన ఎరువులు, పురుగు మందుల వినియోగాన్ని తగ్గించి, సేంద్రియ వనరులతో పంటలను సాగు చేయడం ద్వారా నేల సారాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. ప్రకృతి వ్యవసాయంలో స్థానికంగా లభించే వనరులను వినియోగించుకోవడం ద్వారా రైతులకు సాగు ఖర్చులు తగ్గే అవకాశం ఉందన్నారు. భూమి ఆరోగ్యాన్ని కాపాడడంతో పాటు నాణ్యమైన పంట ఉత్పత్తి సాదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దెబ్బ సుగుణ, ఏఈఓ శివరంజిని, పంచాయతీ కార్యదర్శి శ్వేత, వార్డు సభ్యులు జనగామ రాజేందర్, బల్ల సతీష్, సోదారి సమ్మయ్య, పాగే శ్రీశైలం, రవి, జనగామ రమేష్, చంద్రయ్య. గ్రామ రైతులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలి

**ఆసిఫాబాద్ టౌన్, ఆగస్టు 14, ప్రభాతవార్త**

ప్రతి ఒక్కరు తమవంతుగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని జిల్లా అటవీ శాఖ అధికారిని బాలమణి అన్నారు. జిల్లా కేంద్రంలోని నర్సింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన హర్ ఘర్ తిరంగా తోపాటు, హరితహారం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దేశభక్తిని చాటుకోవాలన్నారు. దీనికోసం హర్ ఘర్ తిరంగా బాధ్యతగా తీసుకోవాలన్నారు. అదేవిధంగా పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటారన్నారు. ఇప్పటికే వర్షాలు అనుకున్న రీతిలో పడడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అటవీ విస్తీర్ణం తగ్గడమే దీనికి కారణమని తెలిపారు. మొక్కలు నాటి వాటి సంరక్షణ కోసం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ తో పాటు ఎఫ్ఆర్ఓ గోవింద్ చంద్ సర్దార్, డిఆర్ఓ ఝాన్సీ రాణి, ఎఫ్ బి ఓ లు సాదిక్, ఉమారాణి, వెంకటేష్, శ్రీవిద్య పాల్గొన్నారు. వన్యప్రాణుల రక్షణలో అటవీ ఉద్యోగి మృతి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో వన్యప్రాణుల రక్షణ కోసం అక్రమ ఉచ్చులు, విద్యుత్ తీగలను తొలగించేందుకు వెళ్లిన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ బానోతు నవీన్ నాయక్ మృతి చెందడం పట్ల ఆసిఫాబాద్ అటవీశాఖ సిబ్బంది సంతాపం వ్యక్తం చేశారు. ఆయన ఆత్మశాంతి కోసం అటవీ క్షేత్ర కార్యాలయంలో మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఎఫ్ఆర్ఓ గోవింద్ చంద్ సర్దార్ మాట్లాడుతూ సిబ్బంది అప్రమత్తంగా, సామూహికంగా గస్తీ నిర్వహించాలని సూచించారు. వన్యప్రాణులు, అడవుల రక్షణపై గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. అక్రమ కలప రవాణా, వన్యప్రాణులకు హాని కలిగించే చర్యలకు పాల్పడే వారిపై వన్యప్రాణి సంరక్షణ చట్టం1972, తెలంగాణ ఫారెస్ట్ యాక్ట్ 1967 ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



మొక్కలు నాటుతున్న డిఎఫ్ఓ బాలమణి

## బీసీ హామీలు అమలు చేయాలి

### - మూడేళ్లు గడిచినా ఒక్క హామీ నెరవేర్చలేదు.. నిరసనగా సైకిల్ యాత్ర

**మంచిర్యాల, ఆగస్టు 14, ప్రభాతవార్త**



ఎన్నికల మేనిఫెస్టోలో బీసీలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం సైకిల్ యాత్ర నిర్వహించారు. మంచిర్యాల పట్టణంలోని ఐబీ చౌరస్తా నుంచి హాజీపూర్ మండల కేంద్రం వరకు యాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ, కామారెడ్డిలో నిర్వహించిన బీసీ డిక్లరేషన్‌లో స్థానిక సంస్థల్లో బీసీలకు నలభై రెండు శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడిచినా బీసీ ఉప ప్రణాళిక, ప్రభుత్వ పనుల్లో నలభై రెండు శాతం రిజర్వేషన్లు, విద్యార్థులకు పది లక్షల వరకు రుణాలు, బీసీ సంఘాలకు ఆర్థిక సహాయం, జిల్లా కేంద్రాల్లో బీసీ భవనాలు, ప్రత్యేక ఎంబీసీ మంత్రిత్వ శాఖ, ఐదేళ్లలో లక్ష కోట్ల బీసీ సంక్షేమ బడ్జెట్ వంటి హామీలను అమలు చేయలేదని విమర్శించారు. ఇప్పటికైనా బీసీలకు ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీసీ సమాజాన్ని సమీకరించి ప్రభుత్వంపై మరింత పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో మహేష్ వర్మ, పడాల శివతేజ, భీమిని రమేష్, మహమ్మద్ లతీఫ్, మంచర్ల సదానందం, తంగళ్లపెల్లి బాపు, సూరయ్య, వేముల కిరణ్, కీర్తి బిక్షపతి, న్యాయవాది కొట్టె నటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లారం ప్రాథమిక పాఠశాలలో స్పోర్ట్స్ దుస్తులు డొనేట్ చేసిన సర్పంచ్ రాజేశం

**లక్షెట్టిపేట, ఆగస్టు 14, ప్రభాతవార్త**



మండలంలోని ఎల్లారం గ్రామపంచాయతీ లోని ప్రాథమిక పాఠశాలలో గ్రామ సర్పంచ్ గొడిశల రాజేశం స్కూల్‌లో చదువుతున్న పిల్లల అందరికీ సొంత ఖర్చులతో స్పోర్ట్స్ డ్రెస్ డొనేట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి జి. శైలజ పాల్గొన్నారు.. ఈ సందర్భంగా తను మాట్లాడుతూ.. ఎల్లారం స్కూల్ పిల్లలందరికీ సర్పంచ్ ప్రత్యేక శ్రద్ధ తో స్పోర్ట్స్ డ్రెస్ ఇవ్వడం చాలా సంతోషంగా ఉంది. అదే విధంగా ప్రభుత్వం కూడా పిల్లలకు షూస్ ఇస్తున్నారు. ఇంకా రానున్న రోజుల్లో స్కూల్ యూనిఫామ్, టై బెల్ట్ కూడా ఇవ్వనున్నట్లు తెలియజేశారు. గ్రామంలో ఉన్న ప్రతి ఒక్క తల్లిదండ్రులు కూడా మీ మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించగలరు అని సూచించారు. ఎల్లారం పాలక వర్గం విద్యకి అధిక ప్రాధాన్యత, ప్రత్యేకమైన శ్రద్ధ చూపించడం చాలా గర్వించదగ్గ విషయం అని కొనియాడారు. పిల్లలందరికీ స్పోర్ట్స్ ఇవ్వడం చాలా ఆనందంగా ఉంది అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమ, సెక్రటరీ వరుణ్, టీచర్లు, వార్డు సభ్యులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలి

### - ఎమ్మెల్యే హరీశ్‌బాబు

### - దేశభక్తి నినాదాలతో హర్ ఘర్ తిరంగా ర్యాలీ

**ఆసిఫాబాద్, ప్రభాతవార్త :**



80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు బీజేపీ ఆధ్వర్యంలో కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో శుక్రవారం హర్ ఘర్ తిరంగా ర్యాలీని ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చౌక్ వద్ద ప్రారంభమైన ర్యాలీలో విద్యార్థులు, యువత జాతీయ జెండాలను చేత పట్టుకొని ఉత్సాహంగా పాల్గొన్నారు. ర్యాలీకి ముందు విద్యార్థులు సామూహికంగా వందే మాతరం ఆలపించారు. ఈ సందర్భంగా సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని చాటాలని పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా పట్టణాలు, జిల్లా కేంద్రాల్లో హర్ ఘర్ తిరంగా ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదే క్రమంలో ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోనూ తిరంగా ర్యాలీ నిర్వహించినట్లు చెప్పారు. నరేంద్ర మోదీ పాలన దేశానికి శ్రీరామరక్ష అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హర్ ఘర్ తిరంగా జిల్లా కన్వీనర్ ఖాంద్రే విశాల్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు దోని శ్రీశైలం, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అరిగేల నాగేశ్వర్‌రావు, ఎస్టీ మోర్చా నాయకుడు కోట్నాక్ విజయ్, బీజేపీ సీనియర్ నాయకులు సతీష్‌బాబు, జాడి అశోక్, మల్లికార్జున్ యాదవ్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్ల గళం ప్రభుత్వానికి వినిపిద్దాం

**భైంసా, ఆగస్టు 14, ప్రభాతవార్త:**



రాష్ట్రవ్యాప్తంగా ఫీల్డ్ అసిస్టెంట్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కార్యాచరణ రూపొందించేందుకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా భైంసా మండలంలోని వానల్‌పహాడ్‌లో తొలి డివిజన్ స్థాయి సమావేశం నిర్వహించారు. ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి తానూర్, బాసర, ముధోల్, కుబీర్, భైంసా, కుంటాల, లోకేశ్వరం మండలాలకు చెందిన ఫీల్డ్ అసిస్టెంట్లు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్మల్ జిల్లా అధ్యక్షుడు సాయేందర్, డివిజన్ అధ్యక్షుడు గోపాల్ మాట్లాడారు. గత 20 ఏళ్లుగా ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలను ప్రభుత్వాలు, అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నా పరిష్కారం లభించలేదన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లకు ఎఫ్‌టీఈ పే స్కేల్, ఇన్సూరెన్స్, బదిలీలు, ఉద్యోగ భద్రత వంటి సౌకర్యాలు కల్పించాలని కోరారు. నాయకులు సూర్యవంశీ, రాములు మాట్లాడుతూ.. మండలాల వారీగా సమస్యలను క్రోడీకరించి ఐఎన్‌టీయూసీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం ఫీల్డ్ అసిస్టెంట్లు అందరూ ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏడు మండలాల ఫీల్డ్ అసిస్టెంట్లు, ప్రతినిధులు పాల్గొన్నారు.